# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:18.10.2020(ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXXI/82/2020 తేది:13.10.2020

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 25-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు మరియు అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు **ఆ తరువాత 14 అక్టోబర్ నుండి 20 అక్టోబర్ వరకు సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలున్నాయి**. పగటి ఉష్ణోగ్రతలు 24-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో తాటాకు తెగులు, మానిపండు తెగులు, అగ్గి తెగులు మరియు కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు

  **తాటాకు తెగులు**

  – 2 మి.లీ. ప్రొఫినోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **మానిపండు తెగులు**

  – 1.0మి.లీ. ప్రొపికోనజోల్ మందును ఒక లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

  **అగ్గి తెగులు**

  – 2.5మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

  **కాండంతొలుచు పురుగు**

  – 10 కిలోల కార్బోఫ్యురాన్ 3G గుళికలు లేదా 4 కిలోల ఫోరేట్ గుళికలను నాటిన 15-20 రోజుల తరువాత ఎకరా పొలంలో వేసుకోవాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో సుడిదోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.4 గ్రా. డైనోటేఫ్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత మేఘావృతమైన ఆకాశం ప్రత్తిలో గూడు మరియు పూత రాలుటకు అనుకూలం, నివారణకు, 2 మీ.లి. ప్లానోఫిక్స్ మందును పది లీటర్ల నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మరియు 0.3 గ్రా. ఫ్లోనికామిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించడమైనది. పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని వరుసగా 3 రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు గమనించినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 2 మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో ఆకులు ఎర్ర బడడం గమనించడమైనది. నివారణకు, 10 గ్రా. మేగ్నిసియం సల్ఫేట్, 10 గ్రా. యూరియా మరియు 1.5 గ్రా. బోరాక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- ఆకుచుట్టు పురుగు, మారుక మచ్చల పురుగు మరియు శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,

  **ఆకుచుట్టు పురుగు**

  – 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **మారుక మచ్చల పురుగు**

  – 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

  **శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**

  – శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.

  – శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.

  – పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,

  – లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.

  – పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.

  – 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- గత వారం రోజులుగా కురిసిన వర్షాల వలన మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901